క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



ఆచంటలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తున్న అధికారులు

పెనుగొండ: ఆచంట మండలంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించినట్లు వ్యవసాయాధికారి బి.నాగరాజు తెలిపారు. గురువారం ఆచంట రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోళ్లను తహసీల్దార్ ఐపీ శెట్టి లాంఛనంగా ప్రారంభించారు. రైతు చేకూరి గోపాలకృష్ణకు ట్రక్ షీట్ జనరేట్ చేసి తహసీల్దార్ కొనుగోళ్లను ప్రారంభించారు. రైతులంతా వరి కోతలు పూర్తయిన వెంటనే ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం పరీక్షించుకుని అమ్మకాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్ఎస్‌సీఎస్ ఆచంట కార్యదర్శి పి.విష్ణు, ఆర్‌బీకే ఇన్‌చార్జి కె.శృతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ



శీతలమాతకు సారె సమర్పిస్తున్న భక్తులు

నరసాపురం: రాయిపేటలోని శ్రీ పుంతలో ముసలమ్మ(శీతలమాత) అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి భక్తులు సారె సమర్పించారు. ముందుగా భక్తులు చీరలు, పసుపు, కుంకుమ, స్వీట్లు తదితర వస్తువులతో కూడిన సారెను మంగళవాయిద్యాల మధ్య రాయిపేటలో ఊరేగించారు. అనంతరం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు తమ్మిశెట్టి బాబ్జి, పోలిశెట్టి తాతారావు, కావలి వెంకటరత్నం, తాడి రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



స్వామి నాయుడు

పెనుగొండ: రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పనిసరిగా పాటించాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆచంటలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే వాటి నమోదు కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. ఫిర్యాదులను 08814–297299 నెంబర్‌కు కాల్ చేసి తెలుపవచ్చని, ఫిర్యాదుల పరిష్కారం కోసం మూడు షిఫ్టులలో సిబ్బందిని, పర్యవేక్షణ అధికారిని నియమించామన్నారు. వీటితో పాటు సి-విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదుల పైనా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారాలను వీడియో సర్వైవల్ బృందాల ఆధ్వర్యంలో రికార్డింగ్ చేస్తామన్నారు. దాని ఆధారంగా ఫోల్డర్ ఆఫ్ ఎవిడెన్స్‌లో నమోదు చేసి, జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయించి ఇప్పటికే రాజకీయ పార్టీలకు అందించిన ధరల చార్ట్ ప్రకారం పార్టీల వారీగా ఖర్చు నమోదు చేస్తామన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఖర్చుని నేరుగా అభ్యర్థులకి నమోదు చేస్తామని వివరించారు. ఇప్పటి వరకూ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏడు చోట్ల, పోలీసులు రెండు చోట్ల సీజ్ చేసిన నగదు రూ.8,44,220 స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. మద్యం షాపుల అమ్మకంపై సైతం నిఘ ఉంచినట్లు తెలిపారు. నియోజక వర్గంలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, పదకొండు వీడియో సర్వైవల్ బృందాల తనిఖీలు చేస్తున్నాయన్నారు. అభ్యర్థులు చేసే అదనపు ఖర్చులను ఈ బృందాలు ద్వారా రికార్డు చేస్తామని తెలిపారు.

మచిలీపట్నం మీదుగా బీహెచ్‌ఈఎల్ సర్వీసు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం నుంచి హైదరాబాద్ (బీహెచ్‌ఈఎల్) ఇంద్ర బస్ సర్వీసు వయా బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం మీదుగా ప్రారంభించామని డిపో మేనేజర్ పి.ఎన్.వి.ఎం.సత్యనారయణ మూర్తి తెలిపారు. భీమవరం డిపో నుంచి రాత్రి 21.00 గంటలకు భీమవరంలో బయలుదేరి గొల్లవానితిప్ప, కృత్తివెన్ను, బంటుమిల్లి మీదుగా ఇంద్ర బస్ హైదారాబాద్ - బీహెచ్‌ఈఎల్‌కు చేరుకుంటుందన్నారు. ఈ సర్వీసు తిరిగి మళ్లీ బీహెచ్‌ఈఎల్ నుంచి సాయంత్రం 20.45 గంటలకు బయలుదేరి భీమవరం ఉదయం 06.25 కు చేరుకుంటుందన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

ఉండి: ఎన్నికల విధుల్లో భాగంగా గురువారం మహదేవపట్నంలోని ఓ మద్యం దుకాణాన్ని ఎంపీడీవో ఎస్ రవీంద్ర, ఈవోపీఆర్‌డీ ఎం రామకృష్ణారెడ్డి, ఏఎస్సై ఎ.సూర్యనారాయణ పరిశీలించారు. స్టాక్, రిజిస్టర్‌ను పరిశీలించి నిల్వలు సరిపోవడంతో సంతృప్తి వ్యకం చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు గానూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నట్లు తెలిపారు.

సాయానికి ప్రతీక రంజాన్

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం: రంజాన్ వేడుకల్లో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: సాయానికి ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా మిషన్ హైస్కూల్ రోడ్డులో ముస్లింలు ఏర్పాటు చేసిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రంజాన్ సేవకు, దాతృత్వానికి ప్రతీక అన్నారు. ఇతరులకు సాయపడమని ఖురాన్ ప్రభోదిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అంజుమన్ సంఘ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, ముస్లిం సంఘ పెద్దలు పాల్గొన్నారు.

పాలకొల్లులో...

పాలకొల్లు అర్బన్: ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో ఒకటైన రంజాన్ పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పూలపల్లి సున్నిజామియా మసీదు(చిన్న మసీదు) వద్ద, అలాగే దగ్గులూరు ఆల్ మదీనా మసీదు వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దగ్గులూరు ఆల్ మదీనా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు హజీ షేక్ ధరమ్ మదీనా ఆధ్వర్యంలో 500 మంది పేదలకు బియ్యం, వస్త్రాలు, పండ్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. అలాగే నూర్ బాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సయ్యద్ బాజీ (గాజుల బాజీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో షేక్ చాన్ బాషా, మసీదు ఇమామ్ రిజ్వానా అహ్మద్, షేక్ సిలార్ సాహెబ్, షేక్ కొండా షరీఫ్, పాపా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలకొల్లు పట్టణంలోని పెద్ద మసీదు వద్ద 45 మంది పేద ముస్లింలకు నిత్యావసరాలు అందజేశారు. పేద ముస్లింలు సైతం రంజాన్ పండుగను అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు గత 20 ఏళ్ల నుంచి సహాయం అందజేస్తున్నట్లు కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు తెలిపారు. ప్రముఖ రైస్ మిల్లర్ వేగేశ్న రంగరాజు, కనుమూరి రామకృష్ణంరాజు, క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు బీహెచ్ విశ్వనాథరాజు, సీహెచ్ సత్యనారాయణరాజు, మసీదు అధ్యక్షుడు మహ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: రంజాన్ పండుగను గురువారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులు పాటు ఉపవాసం చేసి రంజాన్ రోజున వేకువ జామునే నమాజ్ చేసి ఈద్గాలో సమావేశమయ్యేందుకు ముస్లింలంతా ర్యాలీగా తరలివెళ్లి మసీద్ పెద్ద షహభాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్, బాబాజీ, గౌస్, మీరా సాహెబ్, ఖాన్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: రంజాన్ ఉపవాస దీక్షలు ముగియడంతో ఈద్ వేడుకలు గురువారం పెనుగొండ, ఆచంట మండలాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఏలేటిపాడు, అయితంపూడి, అయినపర్రు, కాకిలేరు గ్రామాల నుంచి ముస్లింలు పెనుగొండకు భారీగా తరలి వచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. పెనుగొండ జామియా మస్జిద్‌లో ముస్లిం సంక్షేమ సంఘం పర్యవేక్షణలో హాఫిజ్ దిల్‌షాద్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటివారితో స్నేహభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి షేక్ సుజాయుద్దీన్, షేక్ బాషా, షేక్ మీరా షరీఫ్, ఆవాజు సంఘ నాయకులు షేక్ పాదుషా, ఏలేటిపాడు నాగూరు, హుస్సేన్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాంతంలో

సిద్ధాంతం మదీనా మసీద్‌లో గురువు ఇమామ్ గురువారం ప్రత్యేక ప్రార్థనలు, ఉపన్యాసాలు ఇచ్చారు. ములపర్రులో జామియా మసీద్‌లో గురువు వసీం ముస్లింలకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



పాలకొల్లు అర్బన్: దగ్గులూరులో పేదలకు వితరణ చేస్తున్న దృశ్యం



మొగల్తూరు: ప్రార్థనల కోసం ర్యాలీగా తరలివెళ్తున్న ముస్లింలు



పెనుగొండ: ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

నేడు రెండు ప్రాంతాల్లో గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కాజతూర్పులో..

యలమంచిలి: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) శుక్రవారం మధ్యాహ్నం నుంచి మండలంలోని కాజ తూర్పులో గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ పాతుర్తి బుచ్చిరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుచ్చిరాజు కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెనుగొండ: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పెనుగొండలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. 11 కేవీ లైన్లు చెట్లు కొమ్మలు తొలగింపు పనులతో సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధం



కవిటంలో కాలిబూడిదైన ఇళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ బీవీవీ మురళీకృష్ణ

పోడూరు: మండలంలోని కవిటం శివారు పాటిమీద గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఉదయం 10.45 గంటల సమయంలో ఉడుం బాలకృష్ణ, ఉడుం కోటేశ్వరరావులు నివసిస్తున్న రెండు పోర్షన్ల తాటాకింట్లో వంటగ్యాస్ లీకవడంతో మంటలు వ్యాపించాయి. తరువాత పక్కన ఉన్న మారుమూడి రత్నమ్మ, మారుమూడి శ్రీను కుటుంబాలు నివస్తున్న తాటాకింటికి మంటలు వ్యాపించాయి. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా ఫలించలేదు. అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పాలకొల్లు అగ్నిమాపక సిబ్బంది వాహనంతో వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ప్రమాదంలో దాదాపుగా రూ.3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు ఆర్ఐ కె.రాంబాబు తెలిపారు. అగ్నిప్రమాదంతో 4 కుటుంబాలు నిరాశ్రయులై రోడ్డున పడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక తహసీల్దార్ బీవీవీ మురళీకృష్ణ, ఆర్ఐ రాంబాబు, వీఆర్‌ఓ ఎ.వీరాంజనేయులు సంఘటనా ప్రదేశానికి చేరుకున్నారు. ప్రమాదంలో పూర్తిగా కాలిబూడిదైన ఇళ్లను పరిశీలించి వివరాలు సేకరించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా అధికారులు ఒక్కో కుటుంబానికీ 10 కేజీల చొప్పున బియ్యం అందజేశారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి



పెనుగొండ:తూర్పుపాలెంలో జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్: గాంధీబొమ్మల సెంటర్‌లో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీటీడీ సభ్యుడు మేకా శేషుబాబు

పెనుగొండ: సామాజిక న్యాయానికి ఆద్యుడైన జ్యోతిరావు పూలే మహనీయుడని, ఆయన మార్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం తూర్పుపాలెంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. దేశంలో అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పాటు పడిన మహనీయుడని కొనియాడారు. సీఎం జగన్ పాలన పగ్గాలు చేపట్టిన తరువాత దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వలంటీర్ కన్వీనర్ కర్రి అనురాధా జోగిరెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరక్టరు పోతుమూడి రామచంద్రరావు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, బీసీ నాయకులు దొంగ దుర్గా ప్రసాద్, గుత్తుల బోస్, జుత్తిగ దామోదర్, వేండ్ర లీలా వెంకట రమణ, చెరుకువాడ నరసింహరాజు, నల్లిమిల్లి రాజబాబు, ఏడిద కోదండ చక్రపాణి, కుడిపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ విద్య కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, జేసీఎస్ కన్వీనర్ మోర్త గిరీష్, నాయకులు గుమ్మాపు పెద్దిరాజు, బండి రమేష్, మద్దా చంద్రకళ, జోగి వెంకటేశ్వరరావు, చినిమిల్లి గణపతిరావు పాల్గొన్నార.

పూలపల్లిలో....

పూలపల్లిలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే ఆలోచన విధానాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, పార్టీ నాయకులు అంగర రమేష్, దొమ్మేటి శ్రీను, దొమ్మేటి లోకేష్, గంటా వెంకన్న, కుక్కల శ్రీను పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో....

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొక్కా గంగాధరరావు,కవురు మధు, గుబ్బల నాగేశ్వరరావు, గానుబోయిన దుర్గారావు, కుక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారోత్సాహం

నరసాపురం రూరల్: చామకూరిపాలెం గ్రామంలో తండ్రి ముదునూరి ప్రసాదరాజుకు ఓ వైపు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా నాన్నను గెలిపించాలంటూ ప్రసాదరాజు తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు మండలంలోని మల్లవరంలంక గ్రామంలో ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, సర్పంచ్‌లు బొక్కా రామస్వామి, గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీ సత్యనారాయణ, గుంపుల మూర్తిరాజు పాల్గొన్నారు.

రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయాలి

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ తరపున బరిలో నిలిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి కోరారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి పట్టణంలో గత కొద్ది రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం ఆమె పట్టణంలోని కృష్ణబాబు కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎన్నడూ ఎవరూ అమలు చేయలేదన్నారు. ముదునూరి గత ఐదేళ్ల నుంచి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని, ముదునూరి ప్రసాదరాజును మరోసారి ఎమ్మెల్యేగా చేయాలన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, గోరు సత్తిబాబు, సోమరాజు దుర్గాభవానీ ఉన్నారు.



పెనుగొండ: దేవలో మహిళలతో ప్రచారంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్ 30వ వార్డులో కరపత్రం అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని 30వ వార్డులో గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ సీనియర్ లీడర్లు చిట్టూరి ఏడుకొండలు, గుబ్బల వేణు గోపాలస్వామి (వేణు), పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, జేసీఎస్ కన్వీనర్ మోర్త గిరీష్, వార్డు ఇన్‌చార్జ్ యడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: మల్లవరంలంకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముదునూరి శ్రీకృష్ణంరాజు



నరసాపురం: కృష్ణబాబు కాలనీలో ప్రజలను ఓట్లు అడుగుతున్న శారదావాణి

పెనుగొండలో..

పెనుగొండ: మండలంలోని దేవలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించార. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, పోడూరి గోవర్ధన, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, బొక్కా అరుణ, పోతుమూడి రామచంద్రరావు, వాలంటీర్లు కన్వీనర్ కర్రి అనురాధ రెడ్డి, సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

మేడపాడులో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతుర్తి బుచ్చిరాజు కోరారు. మేడపాడు గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు ఇంటి వద్ద గురువారం జరిగిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించి పాలకొల్లు ఎమ్మెల్యేగా గోపి, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించుకోవాలని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇప్పుడు మనమంతా కాలర్ ఎగరేసి ప్రజలను ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామంటే జగనన్న వలంటీర్‌ల ద్వారా అందించిన సంక్షేమ పాలనే కారణమన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ కార్యకర్తలందరూ ఈ నెల రోజులు కష్టపడి పనిచేసి తనను గెలిపిస్తే వచ్చే ఐదేళ్లు మీ సేవకుడిగా ఉండి మీ అందరి రుణం తీర్చుకుంటానన్నారు. తనకు మాయమాటలు చెప్పడం రాదని కచ్చితంగా పని మాత్రం చేస్తానన్నారు. ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ప్రజలు వైఎస్సార్ సీపీకు అనుకూలంగా ఉన్నారన్నారు. కాపులు సైతం వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తున్నారన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పాతపాటి వాసురాజు మాట్లాడుతూ జగనన్న పథకాలతో ప్రజల్లో పార్టీ ఇమేజ్ పెరిగిందన్నారు. ఆ ఇమేజ్‌ను ఓట్ల రూపంలోనికి మార్చాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, పాలకొల్లు జెడ్పీటీసీ నడపన గోవిందరాజులునాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహరావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, మాజీ ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, స్థానిక ఎంపీటీసీ డేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు వినుకొండ రవి, గుబ్బల వేణు, బోనం బులివెంకన్న, చల్లా విశ్వేశ్వరరావు, చివటపు నాగేశ్వరరావు, చిలుకూరి సుబ్బారావు చౌదరి, అనిశెట్టి మల్లిక, మేడిది విజయ జ్ఞానమణి, దంగేటి రాజమణి, నల్లి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.